జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 10-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 421 పేజీలు: 4 వెల : రూ.7




జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 10-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 421 పేజీలు: 4 వెల: రూ.7

# ఆలయాల్లో భద్రత డొల్ల!





*** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయని పలు కమిటీలు * ఉన్నా మొక్కుబడిగానే పర్యవేక్షణ * ప్రైవేట్ సెక్యూరిటీతోనే కాలయాపన * ఎస్పీ ఆదేశాలు బేఖాతర్ * ఆలయాల ఆవరణలో మాంసం విక్రయాలపై కన్నెత్తి చూడని అధికారులు**

**శ్రీకాకుళం, ఆగస్టు 9 (వార్త):** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అరసవల్లి సూర్యనారాయణస్వామి, శ్రీకూర్మంలోని కూర్మనాథ స్వామి, శ్రీముఖలింగంలోని మధుకేశవస్వామి తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాల్లో భద్రత చర్యలు అంతగా కనిపించవు. ఇటీవల జిల్లాలోని పలు ఆలయాల్లో జరిగిన దుశ్చర్యలు దృష్ట్యా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి దేవదాయ శాఖతో పాటు ఆలయ కమిటీలకు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రతి ఆలయం, ప్రార్ధనా మందిరం, చర్చిల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచనలు చేశారు. అలాగే ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న ఆలయాల నిర్వాహకులతో సంబంధిత స్టేషన్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఆదేశించారు. అయితే చాలా వరకూ ఆలయాల్లో సీసీ కెమెరాలు ఊసేలేదు. కొన్నిచోట్ల వీటిని బిగించినా పర్యవేక్షించిన నాథుడే లేడు. పెద్ద ఆలయాల్లో మాత్రం ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి మమ అనిపించేశారు. వారు కూడా క్యూలైన్ల ద్వారా భక్తులు సక్రమంగా వెళ్లేలా చూసే బాధ్యతను అప్పగించారు తప్ప ఆలయంలోకి ఎవరెవరు వస్తున్నారు, వారి బ్యాగుల్లో ఏం ఉన్నాయి తదితర వాటిని తనిఖీ చేసిన దాఖలాలు లేవు. దీనివల్ల ఆలయ భద్రతకు భక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కొందరు ఆరోపిస్తున్నారు. ఆలయంలోకి ఫోన్లు నిషేధం ఉన్నప్పటికీ అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలోకి మాత్రం కొందరు యధేచ్ఛగా తీసుకువెళుతున్నారు. ఆలయ ఆవరణలో ఫోన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. దాని నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. వారు సక్రమంగా నిర్వహించడం లేదన్న విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తోంది. కేశఖండన శాల వద్దకు తలనీలాలు చెల్లించేందుకు పెద్ద ఎత్తున భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారు తమ బ్యాగులను ఎక్కడ పెట్టుకోవాలో తెలియక నానాయాతన పడుతున్నారు. ప్రతి ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. వారు తమ బ్యాగులకు భద్రపరచుకునేందుకు సరైన సదుపాయాలు లేకపోవడంతో కొంత నిరాశకు గురవుతున్నారు. దేవస్థానం అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ భక్తులకు మౌలిక మౌలిక సదుపాయాల కల్పనపై లేదన్న విమర్శలు ఉన్నాయి.

శ్రీముఖలింగం దేవస్థానం సమీపంలో ఓ వ్యక్తి మాంసం విక్రయాలను కొద్ది నెలల నుంచి చేస్తున్నాడు. దేవస్థానం అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఇకనైనా దేవస్థానం అధికారులు, ఆలయ కమిటీలు స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు అవి పనిచేసేలా పర్యవేక్షించాలని, ఆలయ భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.





# ఆదివాసీల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం

*** వారి సంక్షేమానికి అనేక పథకాలు * గిరి ప్రాంతాలను కలుపుతూ రహదారులు * రూ.4కోట్లతో సెల్‌టవర్లు * గిరిజనులకు 200 యూనిట్లు వరకూ ఉచిత విద్యుత్ * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం * ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు**






**పాతపట్నం, ఆగస్టు 9(వార్త):** ప్రభుత్వం ఆదివాసీల సమగ్ర అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పాతపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన శనివారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ గిరిజనుల జీవన విధానం మార్చేందుకు, విద్యా, ఆరోగ్యంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు 1983లో నందమూరి తారక రామారావు ఐటిడిఎ లను స్థాపించినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రలోని గిరిజనుల అధికంగా ఉండే పాడేరు ప్రాంతంలో గిరిజనుల మధ్య ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను జరుపుకుని గిరిజనుల పైన ఉన్న మామకారాన్ని చాటి చెప్పారని అన్నారు. ఏడాదిలోనే వెయ్యి కోట్ల రూపాయలను వెచ్చించి గిరిజన గ్రామాల ప్రజలు రాకపోకల సౌకర్యం కల్పించే విధంగా గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. తద్వారా మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మెరుగుపడి జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రహదారిలో లేని గ్రామాలు లేకుండా ఉండాలన్నదే అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ భారం పడకుండా బాబు జగజీవన్ రామ్ పథకం కింద 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్‌ను ఆదివాసీలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాతపట్నం నియోజక వర్గంలోని మెలియాపుట్టిలో ఎంఎస్ఎంఈ పార్క్ నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి వారిలో శిక్షణ అందించి వృత్తి నైపుణ్యం పెంపొందించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.4 కోట్లు ఖర్చు చేసి నెట్ వర్క్ లేని గిరిజన ప్రాంతాల ప్రజలకు సాంకేతికత అందుబాటులో తెచ్చేందుకు బిఎస్ఎన్ఎల్ ద్వారా సెల్ టవర్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత దాహార్తిని తీర్చేందుకు రూ.230 కోట్లతో హిరమండలం రిజర్వాయర్ నుండి ఇంటింటికి శుద్ధ జలాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత ఏడాది గిరిజన ప్రాంతాల్లో గిరిజన అభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఇప్పటికే 163 రహదారులు లేని గ్రామాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. 40 గ్రామాల వరకు రహదారుల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం, నరసన్నపేట శాసనసభ్యులు మామిడి గోవిందరావు, బగ్గు రమణమూర్తి, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఎం.అన్న దొర, డిసిసిబి చైర్మన్ సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, ఆదివాసి సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని ఐటీడీఏ పరిధిలోని వైద్య ఆరోగ్య శిబిరం, గిరిజన సహకార సంస్థ, వ్యవసాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

## శాస్త్రోక్తంగా విఖనస జయంతి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** వైఖానస ఆగమ శాస్త్రం మూల పురుషుడు విఖనస నారాయణ జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. స్థానిక జగన్నాథ స్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రక్షా బంధనం నిర్వహించారు. పద్మకుమార్ ఆచార్యులు, రామ కృష్ణమాచార్యులు పూజలు నిర్వహించారు. కోదండరామస్వామి ఆలయంలో కూడా పూజలు జరిగాయి.



# పగలే వెన్నెల..!

**- సరుబుజ్జిలి మండల పరిధిలోని గ్రామాల్లో**

**పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు**

**(సరుబుజ్జిలి)**

విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం, గ్రామ పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం కారణంగా పట్ట పగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవు తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది, కా ర్యదర్శులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శి స్తున్నారు. సరుబుజ్జిలి మండల పరిధిలోని గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.

పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్‌లు ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటుచేసి ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ప్రజలు కోరుతున్నారు.






## ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** సినీ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫాన్స్ అసోసియేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో 50 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొనంగి శంకర్ ఆచారి , పింటు గౌడో, ఉప్పాడ కామేష్ రెడ్డి,ప్రమోద్, వెంకట రమణ, చిత్తరంజన్ గౌడో,జానీ, మహేశ్, రేవంత్, నారాయణ గౌడో, జనార్ధన్ సాహుమరియు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..ఎన్నికల దొంగలారా నిష్క్రమించండి!



**పలాస, ఆగస్టు 9(వార్త):** స్వాతంత్రాన్ని కాపాడండి రాజ్యాంగాన్ని కాపాడండి ప్రజాస్వామ్యాన్ని కాపాడా లని రాష్ట్ర కమిటీ సభ్యులు డి.హరనాథ్ పిలుపుని చ్చారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బొడ్డపాడు గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్, ఏఐకేఎం జాతీ య కౌన్సిల్ సభ్యులు మద్దెల రామారావు సంయుక్తం గా సర్ స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ పేరుతో ఓట్ల తొలగింపు నిరసిస్తూ దేశవ్యా ప్తంగా 9 నుం11 వరకు నిరసనలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రాన్ని కాపాడండి రాజ్యాంగాన్ని కాపాడండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి .అనే నినాదంతో ఆగస్టు 15 వరకు ఆందోళన చేపట్ట నున్నట్లు తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఓట్ల తొలగింపుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 64 లక్షల ఓట్లు తొలగింపుకు శ్రీకారం చుట్టారని అన్నారు. మిషన్ రీడబుల్ ఫార్మాట్లో ఎలక్ట్రానిక్ ఓటర్ లిస్ట్ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**మందస, ఆగస్టు 9(వార్త):** ప్రపంచ ఆదివాసీదినోత్సవం సందర్భంగా మందస మండలంలోని కొండలోగాం పంచాయితీ కరియాపల్లి గ్రామములో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజనుల మమేకం కాగా, వక్తలు మాట్లాడుతూ ప్రధాన అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. వేదికలో గిరిజనశక్తి సంక్షేమ సంఘం పలు గ్రామాల సమస్యలను సేకరించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఐటీడీఏను మందస ప్రాంతంలో ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతంలో రాజ్యాంగం కల్పించిన 1/70 చట్టం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఐటీడీఏ శాఖలో వివిధ ఉద్యోగాలను గిరిజనులకే కేటాయించాలని, జీడి, మామిడి గిరిజన ఉద్యానవన పంటలకై ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, ఆయా శాఖలకు సంబంధించి కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. అటవీ హక్కులను పరిరక్షిస్తూ గిరిజన చట్టాలను గౌరవించి రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని, గిరిజన ప్రాంతాలలో ఐదవ షెడ్యూల్ చేర్చి తక్షణ రక్షణ కల్పించాలని, గిరిజన ప్రాంతాలలో రహదారులు, త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలన్నారు. గిరిజన గ్రామాలలో క్వారీ, గ్రానైట్ తవ్వకాల మంజూరుపై ఆయా గ్రామ పంచాయితీల తీర్మానాలు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆహ్వానాన్నిఎస్.గున్నయ్య మాస్టారు పలుకగా, సభాధ్యక్షునిగా ఎస్.రామారావు, సంఘ అధ్యక్షుడు ఎస్.నరసింహులు, మానవహక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉద్యోగ సంఘాల నాయకుడు ఎస్.నారాయణ మాస్టారు, ఏపీసీఎల్సీ జిల్లా అధ్యక్షుడు దానేసు, రైతు కూలీ సంఘం రమేష్, హరికృష్ణ, శాంతారావు, కుమార్, జగ్గారావు, వెక్కన్న, దాశరథి, సంఘం నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మందసలో ఆదివాసీ వికాస పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సంప్రదాయక నృత్య ప్రదర్శనతో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ గిరిజనుల భూములకు గిరిజన ప్రాంతాల్లో రక్షణ లేకుండా పోయిందని, గిరిజన గ్రామాల్లో గిరిజనేతరుల ఆగడాలు ఎక్కువయ్యాయని, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు గిరిజన ప్రాంతాల్లో భూములను చట్ట విరుద్ధంగా సంపాదిస్తున్నారని, ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తున్నారన్నారు. గిరిజనులు సాగుచేస్తోన్న భూములకు పట్టాలివ్వడం లేదని, గిరిజనులు దశాబ్దాల తరబడి సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వకుండా గిరిజనేతరులకు పట్టాలు మంజూరుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి గిరిజనులు సాగుచేస్తున్న భూములకు తక్షణమే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, భూ ఆక్రమణలు ఆపాలని, నకిలీ గిరిజన ధ్రువపత్రాలు ఆపాలని, గిరిజన ఆవాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయలు సక్రమంగా అందాలని, గిరిజన సంస్కృతి, సంప్రదాయం పరిరక్షణ జరగాలన్నారు. అదే అజెండాతో కార్యక్రమం నిర్వహణ జరిగింది.

కార్యక్రమంలో అధ్యక్షుడు జగన్, చంద్రరావు, ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాయకులు, గణేశ్వరరావు, మండల జనసేన ఇంచార్జి సంతోష్ పండా, జడ్పీటీసీ చంద్రమ్మ, పలాస ఆదివాసీ వికాస పరిషత్ నాయకులు మోహనరావు, డొంబురు, దండాసి, సోమలయ్య, భాస్కరరావు,అబ్రహం, సుందర్సింగ్, అప్పారావు, కిరణ్, చిత్రసేను, రాజు, వెంకటరావు, సోమేశ్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జిల్లా వజ్రోత్సవాల్లో గ్రామీణ క్రీడల పోటీలు

**శ్రీకాకుళం, ఆగస్టు 9(వార్త):** శ్రీకాకుళం జిల్లా ఏర్పాటై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రాచీన, గ్రామీణ క్రీడల పోటీలు ఈ నెల 14వ తేదీ ఉదయం 9గంటలకు కోడి రామమూర్తి క్రీడా ప్రాంగణం, శ్రీకాకుళం వద్ద నిర్వహించబడనున్నాయనీ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రకటించిన నియోజకవర్గ జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు బదులుగా ఈసారి క్రింది ప్రాచీన, గ్రామీణ క్రీడలు నిర్వహించబడనున్నాయని వివరించారు. కర్రసాము(పురుషులు, మహిళలు), సంగిడీలు(పురుషులు), ముద్దార్ (పురుషులు), పిల్లిమొగ్గలు(పురుషులు) నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 11వ తేదీ ఉదయం 9గంటలకు కోడి రామమూర్తి క్రీడా ప్రాంగణం వద్ద హాజరుకావలసిందిగా డి ఎస్ డి ఒ పేర్కొన్నారు. సంగిడీ పోటీలకు ఇప్పిలి అప్పన్న-9949861168, కర్రసామునకు శ్రీహర్ష- 7032737001, ముద్దార్ అండ్ పిల్లిమొగ్గలకు గోవింద్ - 9182018180 నంబర్లలో సంప్రదించాలన్నారు.



## శ్రీకాకుళం డివిజన్‌లో కలపండి!

**- దూరాభారంతో అవస్థలు పడుతున్న మండల వాసులు**

**-మళ్లీ శ్రీకాకుళం డివిజన్ లో చేర్చాలని కోరుతున్న ఎల్ ఎన్ పేట ప్రజలు**

**ఎల్ఎన్ పేట, ఆగస్టు 9(వార్త):** ఎల్ఎన్ పేట మండలాన్ని టెక్కలి డివిజన్ నుంచి తప్పించి శ్రీకాకుళం డివిజన్‌కు కలపాలని ఎల్ఎన్ పేట మండల ప్రజలు కోరుతున్నారు. పలు సంతకాలతో కూడిన లేఖను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావుకు అందజేశామన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకునేందుకు టెక్కలి డివిజన్ కేంద్రానికి వెళ్లాలంటేనే చాలా ఇబ్బందిగా ఉందని పనులు కోసం తప్పక భయపడి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన శ్రీకాకుళంతో పోలిస్తే టెక్కలికి ఎల్ఎన్ పేట మండలం చాలా దూరంలో ఉందని. గత ప్రభుత్వం హయాం ముందు శ్రీకాకుళం డివిజన్ గా కొనసాగేదని అప్పటి వైకాపా ప్రభుత్వం టెక్కలి డివిజన్ కేంద్రంగా మార్చింది అప్పటినుంచి టెక్కలి వెళ్లేందుకు పలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ మండల ప్రజలు అప్పట్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని వారు అంటున్నారు. శ్రీకాకుళం-ఎల్.ఎన్.పేట మధ్య దూరం 41 కిలోమీటర్లు. ఈ రెండిం టికీ మధ్యలో నియోజకవర్గ కేంద్రం, పట్టణ ప్రాంతమైన ఆమదా లవలస కూడా ఉంది. ఈ రెండింటి మధ్య రవాణా సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వ కార్యా లయాల్లో పనులు చేయించుకునేందుకు టెక్కలి డివి జన్ కేంద్రానికి వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు భయపడిపోతున్నారు. కనుక తమ మండ లాన్ని తిరిగి శ్రీకాకుళం డివిజన్లో చేర్చాలని కోరుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జిల్లాల పునర్వి భజనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఎల్.ఎన్.పేట మండల ప్రజల అభిప్రాయాన్ని ఈసా రైనా తమ కష్టాలను గమనించి, విన్నపాన్ని మన్నించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఐఎంఎల్ డిపో కార్మికుల ఉపాధిని దెబ్బతీయొద్దు

**-మెడకు ఉరి తాళ్లు బిగించుకుని నిరసన**

**ఎచ్చెర్ల, ఆగస్టు 9(వార్త):** ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోకు భూములిచ్చిన దళిత కార్మికుల పొట్టకొట్టవద్దని సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపోను విడదీసి టెక్కలిలో మరో మద్యం డిపో ఏర్పాటుకు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల ఉపాధి కాపాడాలని కోరుతూ ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గత 11 రోజులుగా ఆందోళన చేస్తున్న హమాలీలు 12వ రోజు శనివారం మెడకు ఉరి తాళ్ళు బిగించుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఎచ్చెర్ల గ్రామంలో దళిత కుటుంబాలు నుండి జాతీయ రహదారి ప్రక్కన కోట్లాది రూపాయలు విలువ చేసే 4 ఎకరాలు భూమిని ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఎచ్చెర్లలో బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం భూములిచ్చిన దళిత కుటుంబాలకు చెందిన కార్మికులుగా, హమాలీలుగా 80మంది లోడింగ్, అన్ లోడింగ్ పనులు పనిచేస్తూ రోజు వారీ వచ్చే ఆదాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఒక డిపో ద్వారా కొనసాగుతున్న దాన్ని నేడు జిల్లా నుండి 8 మండలాలు ప్రక్క జిల్లాలకు వెళ్ళినా కూడా డిపో విడగొట్టి ఇప్పుడు కొత్తగా టెక్కలిలో మరో డిపో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఎచ్చెర్లలో ప్రభుత్వ సొంత గోడౌన్ ద్వారా మద్యం సరఫరా చేస్తుంటే అదనంగా టెక్కలిలో మరో ప్రైవేట్ గోడౌన్ అద్దెకు



తీసుకొని ఎర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తేది:08.07.2025న ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని విమర్శించారు. దీని వలన టెక్కలిలో గోడౌన్ కు ప్రభుత్వం అద్దె చెల్లించాలని, అదనపు సిబ్బందిని నియమించాలని నెలకు లక్షలాది రూపాయలు ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని అన్నారు. మరో వైపున ఎచ్చెర్ల డిపో పైనే ఆధారపడిన ఉపాధి పొందుతున్న 80 దళిత, పేద కుటుంబాలకు చెందిన హమాలీలకు తగినంత ఆదాయం లేక కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. కింజరాపు.అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖా మంత్రిగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తికి, పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలి గానీ భూములిచ్చిన కార్మికుల ఉపాధి దెబ్బతీసేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేసారు. ఎచ్చెర్ల ఐయంఎల్ డిపోను విడదీసి టెక్కలి మండలం తిర్లంగి గ్రామంలో అదనంగా మరో మద్యం డిపో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే రద్దు చేసి ఎచ్చెర్ల డిపోను యధావిధిగా కొనసాగించి దళితులు,పేదలుగా ఉన్న హమాలీల ఉపాధిని కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎచ్చెర్ల ఐఎంఎల్ డిపో హమాలీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.బంగార్రాజు నాయకులు టి.రామారావు, ఎన్.సురేష్, ఎన్.రమణ, బోనెల.రాము, పి.రామారావు, ఎల్.సీతారాం, ముద్దాడ.రాజు, కె.వి రమణ, ఎస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పూర్ణిమ



**కోటబొమ్మాళి, ఆగస్టు 9(వార్త):** రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్రంలోని తెలుగింటి ఆడపడచులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ అన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుంది. పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోంది. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుంది అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

**పలాస, ఆగస్టు 9(వార్త):** రక్షాబంధన్ వేడుకలు రామకృష్ణపురములోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు విద్యార్థులందరికి, ప్రేమతో రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాటలాడుతూ అన్నదమ్ములు ప్రేమానురాగాలుకు ప్రతిబింబమే రాఖీ పండుగని తెలియజేశారు. ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి మాటలాడుతూ ఈ స్కూల్ నండి విద్యార్థిని విద్యార్థులు అన్నాచెల్లిలుగా మేలగాలని సూచించారు. కార్యక్రమంలో ఉప అధ్యక్షులు తాళాసు శ్రీను, ఉపాధ్యాయులు అనుదీప్, దాలేటి, సూర్యతేజ, లావణ్యకృష్ణ ప్రవీణ, వార్డెన్స్ మౌనికా, అనితా,







చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** ఇచ్ఛాపురంలో అనాథ ఆశ్రమం చిన్నారులతో రాఖీ వేడుకలు నిర్వహించారు. రోటరీ యువజన మాసోత్సవాలు లో భాగంగా ఒడిశా చికిటి బ్లాక్ బహి సతి గ్రామంలో గల గోపాలకృష్ణ సేవా అనాథ గురుకుల ఆశ్రమం లో గల సుమారు 40 మంది బాలురు కు రోటరీ క్లబ్ తరపున బాలికలు రాఖీ లు కట్టారు. కార్యక్రమంలో మోహన్ వెంకటేష్, రామ కోటి,రామా రావు, దినేష్,షణ్ముఖ, తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

**సరుబుజ్జిలి, ఆగస్టు 9(వార్త):** సరుబుజ్జిలి మండలంలో పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సోదరులకు చెల్లిలు, అక్కలు రాఖీ కట్టి మిఠాయిలు పంచుకుని ప్రేమానురాగాలు తెలిపారు.

**నందిగాం, ఆగస్టు 9(వార్త):** నందిగాం మండలంలో పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ములకు అక్క చెల్లెలు రక్షాబంధన్ కట్టి సందడి చేశారు.

**భామిని, ఆగస్టు 9(వార్త):** అన్నా చెల్లి అనురాగాం ఆప్యాయత ప్రేమ అనురాగాల సంబంధంమే రాఖీ పౌర్ణమి రాష్ట్రంలో ఉత్తర భారతదేశంలో రాఖీ పౌర్ణమి రోజు సోదురులకు చెల్లిలు అక్కలు రాఖీ కట్టి మిఠాయిలు పంచుకుని ప్రేమానురాగాలు తెలిపారు.

**హిరమండలం/**









## అలరించిన భక్తరంజని



**ఇచ్ఛాపురం, ఆగస్టు 9(వార్త):** రాఖీ పౌర్ణమి శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శుభ సందర్భంగా బెల్లుపడలో వెలసి ఉన్న ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర భక్తి రంజని వీనులకు విందుగా అలరించింది .ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మావూరు త్రినాధ పాల్గొన్నారు. గాత్రంపై చిన్నా గురు స్వామి ,అనపాన మణికుమారి ,కీబోర్డుపై హేమంత్ కుమార్ బాడిత్య తబలాపై నిత్యానంద్ బాడెత్యాలు సహకారాన్ని అందించారు .కమిటీ ఆలయ అర్చకులు కళాకారుల సమక్షంలో సీనియర్ కళాకారులు మావూరు త్రినాథ్ కు సాలువ తో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు కోన తాతారావు కళాకారులు సత్కరించారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-రూ.23,44,463 చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి**

**-మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**కోటబొమ్మాళి, ఆగస్టు 9(వార్త):** అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధివరం లాంటిదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ కార్యాలయంలో శనివారం 18 మంది లబ్ధిదారులకు రూ. 23,44,463 చెక్కులను మంత్రి వర్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఇప్పటివరకు 81 మంది లబ్ధిదారులకు రూ.ఒక కోటి 30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందించడం జరిగిందని పేర్కొన్నారు, వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారం లోకి వచ్చినప్పటి నుంచి పేదలకు అన్ని విధాలా మేలు చేసేలా పని చేస్తున్నదన్నారు. వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి సహాయ నిధులుసైతం పక్కదారి పట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 400 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరిగిందన్నారు, చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా మంత్రి వర్యులకు లబ్ధి దారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**లబ్ధిదారుల వివరాలివే**

టి.షన్ముఖరావు, నందిగాం మండలం, కర్లపుడి, రూ. 1.80,000, ఎన్. సుందరమ్మ నందిగాం మండలం, కవిటి అగ్రహారం, రూ. 72, 656, జి.గిరిబాబు, నందిగాం మండలం, చెరుకుపల్లి, రూ, 41,200, బి.గజపతిరావు, నందిగాం మండలం, రూ.36,500, టీ,లక్ష్మ అమ్మ సంతబొమ్మాళి మండలం, లక్కివలస, రూ, 54,258, ఎం, కర్రయ్య, సంతబొమ్మాళి మండలం లక్కివలస, రూ.1,40,000, ఎస్, రాజేశ్వరి, సంతబొమ్మాళి మండలం, ఆర్,హెచ్చురం, రూ, 58,318, ఎస్, తాతయ్య, సంతబొమ్మాళి మండలం, లక్కివలస, రూ,58,795, జి.వెంకటరావు, సంతబొమ్మాళి మండలం కాశీపురం, రూ, 60,000, పి.మల్లేసు, సంతబొమ్మాళి మండలం, చిల్లపేట, రూ, 32,000, డి, సింహచలం సంతబొమ్మాళి మండలం మూలపేట, రూ.4,00000, ఎన్, మోహిత్, సంతబొమ్మాళి మండలం, డిజీపురం, రూ. 45, 178, ఎ,ఎస్ గుప్తా కోటబొమ్మాళి గ్రామం, రూ.84,074, పి. ఉదయ్ కుమార్, కోటబొమ్మాళి, మండలం, పట్టుపురం, రూ. 74,358, కె.వాణయ్య, కోటబొమ్మాళి మండలం, సింహాద్రిపురం, రూ. 87,226, బి.కుమారి, కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు, రూ. 20,000, టి.భాస్కరరావు, శ్రీకాకుళం,రూ. 5,00000, బి.సత్యన్నారాయణ, టెక్కలి మండలం సార్లిగాం, రూ.4,00000, లబ్దిదారులకు మంత్రి వర్యులు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా

# కొత్తమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహిద్దాం

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**-వచ్చేనెల 23 నుంచి 25 వరకు వేడుకలు**

**-అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**-విశాఖపట్నం కనకమహాలక్ష్మి ఆలయానికి ధీటుగా కొత్తమ్మతల్లి ఆలయఅభివృద్ధి**

**-ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి**

**కోటబొమ్మాళి, ఆగస్టు 9(వార్త):** భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నందున అత్యంత వైభవంగా నిర్వహిద్దామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో వచ్చే నెల 23 నుంచి 25 వరకు జరగనున్న ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఉత్సవాలు గతం కంటే ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలో మూడు దేవాలయాలు రాష్ట్ర పండగ ప్రకటించిందని అన్నారు. గత సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించామని అన్నారు. విశాఖపట్నం కనకమహాలక్ష్మి దేవాలయానికి ధీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సులువుగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంతంగా దర్శనానికి వెళ్ళే విధంగా క్యూలైన్లు, పార్కింగ్ కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ఉత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా శోభాయాత్రను నిర్వహిద్దామని అన్నారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలని సూచించారు, అదేవిధంగా ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య నిర్వహణ, వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు,

**17న గాలిగోపురం ప్రారంభం**

ఈనెల 17న కొత్తమ్మ తల్లి గాలిగోపురం ప్రారంభించనున్నట్లు తెలిపారు, అదేవిధంగా ఆలయానికి రంగులు, విద్యుద్దీకరణ అలంకరణ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546